క్లుప్తంగా

నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులతో నాయకులు

గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లె కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చిట్కూరి అనంత రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఎన్నుకున్నామని జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం తెలిపారు. అధ్యక్షుడిగా గాదె రాజు, ప్రధాన కార్యదర్శిగా అంజనేయులు, ఉపాధ్యక్షుడిగా వజ్ర నరేష్, బామండ్ల రాజేందర్, కార్యదర్శులుగా పాలవేని కనుక య్య, బామండ్ల తిరుపతి, కోశాధికారిగా తు మ్మ చందు, సంయుక్త కార్యదర్శిగా యాలాల రమేష్ నియామకమయ్యారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కుసుంభ తిరుపతి, ప్రధాన కార్యదర్శి చాడ సతీష్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లి శంకరయ్య, సిందె చందర్, నాయకులు శంకర్, మల్లయ్య, హరీశ్, రహీం పాల్గొన్నారు.

కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తాం

చొప్పదండి: త్వరలో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకుడు సమద్ నవాబ్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సంక్రాంతి లోపు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు గ్రామ, పట్టణ, మండల కమిటీలను పూర్తి చేస్తామన్నారు. రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవుతున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, ముద్దసాని రంగయ్య, గుర్రం రమేశ్‌గౌడ్, మావురం రాములు, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

చొప్పదండి: మండల కేంద్రంలోని శివకేశవాలయానికి కటుకం తిరుమల కుటుంబ సభ్యులు రూ. 36 వేల విలువైన వెండి మంగళహారతి, చెంబులను ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందించారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షుడు దూస రాము, దండె శ్రీనివాస్, సిరిపురం తిరుపతి, తాటిపెల్లి అంజయ్య, జనగామ సత్యనారాయణ, సింహాచలం ప్రభాకరాచార్యులు, మురళి, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

రామడుగు: కరీంనగర్ జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5న జిల్లా స్థాయి యువజనోత్సవాలు, సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నామని జాతీయ యువజన అవార్డు గ్రహీతలు అలువాల విష్ణు, రేండ్ల కళింగశేఖర్ ప్రకటనలో కోరారు. పోటీలు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతోందని, పోటీలు ప్రధానంగా జానపద నృత్యం, గేయాలు, ఉపన్యాస పోటీలు జిల్లా స్థాయి నిర్వహణ ఉంటుందని, కరీంనగర్ జిల్లా వాసులై, 15 నుంచి 29 ఏళ్ల వయస్సు ఉన్నవారికి మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. వివరాల కోసం 8309831948 నంబరుకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

మట్టి తరలింపుపై ఫిర్యాదు

సైదాపూర్: మండలంలోని ఎలబోతారం పావురాల చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న కుంచం సాయికుమార్‌పై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మ్యాకల శిరీష వివిధ శాఖల అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు, సర్పంచ్ సమాచారం మేరకు సోమవారం సాయికుమార్ జేసీబీ, టిప్పర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్, అటవీ, ఇరిగేషన్ అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్, ఉపసర్పంచ్ రవీందర్ కోరారు.

నేడు మెగా వైద్యశిబిరం

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఆర్ఐ డాక్టర్ నేరేళ్ల దామోదర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఆర్ఐ వైద్య బృందం ఆధ్వర్యంలోదామోదర్ తల్లిదండ్రులు నేరేళ్ల రాధమ్మ,రామస్వామి జ్ఞాపకార్థ గ్రామంలో శిబిరం నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

గీతకార్మికుడికి ఆర్థికసాయం

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం దుర్శేడ్‌కు చెందిన గీతకార్మికుడు కొయ్యడ లచ్చయ్యకు రూ.15వేల ఆర్థికసాయం చెక్కును మంగళవారం బీసీ సంక్షేమ అధికారి రాజమనోహర్‌రావు అందించారు. ఇటీవల లచ్చయ్య తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్రగాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందాడు. లచ్చయ్యకు వైద్యఖర్చుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కును ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శరణ్య, మోకు దెబ్బ మండల అధ్యక్షుడు హరీశ్, దుర్శేడ్ గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర భూమయ్య, న్యాలం భూమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి ని వాళి అర్పించారు. విద్య ద్వారానే మహిళల వికాసం జరుగుతుందని మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి, దళిత, బహుజన స్త్రీ జనోద్ధరణకు జీవితాంతం కృషి చేసిన మొట్ట మొదటి ఉపాధ్యాయురాలని పలువురు కొనియాడారు. ఆమె ఆశయ సాధనలో భాగంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం బాలికల విద్య, సంక్షేమం, భద్రత, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. నేటి మహిళలకు స్ఫూర్తి ప్రదాత అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. మహిళా టీచర్లు, మహిళా ప్రజాప్రతినిధులు, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలను సన్మానించారు. దళిత శక్తి ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. అన్ని రంగల్లో మహిళలు ముందుకు సాగాలని, పార్లమెంట్‌లో రిజర్వేషన్ కోసం మహిళలు ఉద్యమించాలన్నారు. సమాజంలోని రుగ్మతలు రూపుమాపడానికి సావిత్రిబాయి జీవితాంతం కృషి చేశారన్నారు. అణగారిన, నిమ్నవర్గాల అభ్యున్నతికి జ్యోతిబాపూలే సహకారంతో బాలికల పాఠశాలలు ఏర్పాటే చేశారని, బాలికల ఉన్నత చదువులు అభ్యసించేందుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆ యా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



రామడుగు జిల్లా పరిషత్ పాఠశాలలో నివాళి అర్పిస్తున్న టీచర్లు



హుజూరాబాద్: నివాళి అర్పిస్తున్న నాయకులు, తదితరులు



ఇల్లందకుంట: సావిత్రిబాయిపూలే చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



రామడుగు: గోపాల్‌రావుపేట ప్రధాన చౌరస్తా వద్ద...



గన్నేరువరంలో మహిళా టీచర్లకు సన్మానం



చిగురుమామిడి: బొమ్మనపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో...



చొప్పదండిలో నాయకుల నివాళి





జమ్మికుంట: మాట్లాడుతున్న గెల్లు శ్రీనివాస్‌యాదవ్, హాజరైన మహిళలు

టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించాలి



హుజూరాబాద్: మేళాను ప్రారంభిస్తున్న రాధిక



శంకరపట్నం: మాట్లాడుతున్న అధికారి రాజిరెడ్డి



చిగురుమామిడి: మేళాను ప్రారంభిస్తున్న ఎంపీపీ

- మండల స్థాయి టీఎల్‌ఎం మేళాలు ప్రారంభం
- విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే బోధన ఉపకరణాలు తయారు చేసిన ఉపాధ్యాయులు

హుజూరాబాద్: ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్‌ఎం)ను వినియోగించినప్పుడే విద్యార్థులు నిర్దేశించిన సామర్థ్యాలు సాధిస్తారని జిల్లా సెక్టోరల్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. మేళాను మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల ప్రారంభించారు. ఉపాధ్యాయులందరూ వినూత్న నైపుణ్యాలతో భోదన, అభ్యసన సామగ్రిని అద్భుతంగా తాయరు చేశారని హర్షం వ్యక్తం చేశారు. మేళాను అశోక్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం టీచర్లకు పలు సూచనలు చేశారు.

గన్నేరువరం: విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేరీతిలో బోధించేందుకు వీలుగా ఉపాధ్యాయులు టీఎల్‌ఎం తయారు చేశారని ఎంపీడీవో అవునూరి స్వాతి అన్నారు. జంగపల్లి కాంప్లెక్స్ పాఠశాలలో టీఎల్‌ఎం మేళాను ప్రారంభించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన దాదాపు వందకుపైగా బోధన ఉపకరణాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో మెరుగైన విద్యాభోదనకు ఉపకరణాలు ఉపయోగపడుతాయని, తరగతి గదిలో పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలోని వెన్కెపల్లి ఉన్నత పాఠశాలలో మూడో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో భాగంగా మేళా నిర్వహించారు.

శంకరపట్నం: ఉపాధ్యాయులు భోదన అభ్యాసన సామగ్రి ఉపయోగిస్తే విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలు అర్థం చేసుకుంటారని నోడల్ అధికారి రాజిరెడ్డి అన్నారు. కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. మేళా కోసమే కాకుండా నిరతంరం తరగతి గదిలో భోదించాలని సూచించారు. సావిత్రిబాయి పూలే జయంతిన మేళా నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుందని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. టీఎల్‌ఎంతో గుణాత్మక విద్య అందించాలన్నారు.

చిగురుమామిడి: బొమ్మలతో చెప్పే పాఠాలు విద్యార్థులకు త్వరగా అర్థంమవుతాయని ఎంపీపీ కొత్త వినీత అన్నారు. చిగురుమామిడి జెడ్పీపాఠశాలలో టీఎల్‌ఎం మేళా ప్రారంభించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్‌ఎం పరిశీలించి మెరుగైన విద్యాబోధన చేస్తే కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎంపీపీ పూలమాల నివాళి అర్పించారు.

ఇల్లందకుంట: సంప్రదాయ బోధనకు స్వస్తి పలికి ఆధునిక పద్ధతిలో బోధకు ఉపాధ్యాయులు సన్నద్ధమవుతున్నారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో టీఎల్‌ఎం మేళాను సర్పంచ్ కంకణాల శ్రీలత ప్రారంభించారు. టీచర్లు టీఎల్‌ఎంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ఇన్‌చార్జి ఎంఈఓ శ్రీనివాస్, హెచ్‌ఎంలు సాంబయ్య, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవో విడుపు శ్రీనివాస్ అధ్యక్షతన మేళా నిర్వహించారు. ఉపాధ్యాయులు వినూత్న నైపుణ్యాల సామగ్రి విద్యార్థుల మేధస్సుకు ఉపయోగకరంగా ఉంటాయని జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. విద్యలో నూతన విధానానికి నాంది పలికే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులను అభినందించారు. నిర్దేశించిన సామర్థ్యాలను సాధనకు టీఎల్‌ఎం మేలు చేస్తుందన్నారు.

చొప్పదండి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవో వేణుకుమార్ ఆధ్వర్యంలో మేళా నిర్వహించారు. టీఎల్‌ఎం ప్రదర్శనలతో ఉపాధ్యాయులందరు ఆలోచనలను ఇతరులతో పంచుకోవచ్చని ఎంఈవో వేణుకుమార్ అన్నారు. మేళాలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



గన్నేరువరం: మేళాను పరిశీలిస్తున్న ఎంపీడీవో స్వాతి



జమ్మికుంట: మేళాను సందర్శిస్తున్న కనుమల్ల విజయ



చొప్పదండి: మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

గన్నేరువరం: మండలంలోని మైలారం, సాంబయ్యపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంగళవారం అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఇష్రత్ సుల్తానా పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సుమ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



మైలారంలో చిన్నారులకు అన్నప్రాసన

డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన

ఇల్లందకుంట: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మండలంలోని లక్ష్మాజీపల్లి గ్రామంలో మంగళవారం డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మేనేజర్ నరసింహ మాట్లాడుతూ మహిళలు పొదుపు రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష, జీవనజ్యోతి యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్ నగదు చెల్లింపులో జాగ్రత్తలు పాటించాలన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జి మేనేజర్ నరసింహ

క్రీడా సామగ్రి అందజేత



వాలీబాల్ సామగ్రి అందిస్తున్న అరవింద్‌రెడ్డి

రామడుగు: మండలంలోని దత్తోజీపల్లి క్రీడాకారుల కోసం బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు పింగిళి అరవింద్‌రెడ్డి వాలీబాల్ క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు సుధాకర్, సాగర్, సాజీద్, శివ, చారి, మధు, సమీర్, విజయ్, వివేక్, కార్తీక్ పలువురు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



రామడుగు:క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామడుగు: మండల కేంద్రంలో మంగళవారం పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవధూత శ్రీనివాస్, ఏ. భారతి, రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజేందర్, నాయకులు హేనాహేరియట్, మంజుశ్రీ, ప్రేమ్‌సాగర్, శిరీషా, శ్రీలత, శారద, రమేశ్, దేవేందర్, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, శ్రీనివాస్, భీమయ్య పలువురు పాల్గొన్నారు.

గన్నేరువరం: పీఆర్‌టీయూటీఎస్ 2023 క్యాలెండర్‌ను మంగళవారం మండలంలోని జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, మండల అధ్యక్షుడు ఈ మల్లేశం, ప్రధాన కార్యదర్శి పెద్ది బీరయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శక్తి కేంద్రం ఇన్‌చార్జీల సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న మాడ గౌతమ్‌రెడ్డి

ఇల్లందకుంట: బీజేపీ ఇల్లందకుంట మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జీల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హుజూరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ నెల 7న పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దేశంలోని అన్ని అసెంబ్లీలలోని శక్తి కేంద్రం ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులతో వర్చువల్ సమావేశం హుజురాబాద్‌లోని మధువని గార్డెన్స్‌లో నిర్వహిస్తామఅన్నారు. మండలంలోని బూత్ అధ్యక్షులు, పూర్తి కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల ఇన్‌చార్జి బింగి కరుణాకర్, మండల ప్రధాన కార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, శక్తింకేంద్రం ఇన్‌చార్జీలు ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, ప్రభాకర్, అబ్బిడి తిరుపతిరెడ్డి, రావుల విజయ్‌బాబు, మడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై పోరాటం చేయాలి

మానకొండూర్: స్థానిక సమస్యలపై బీజేవైఎం నాయకులు పోరాటం చేయాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్శెట్టి సంపత్ సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం బీజేవైఎం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అధికారమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. గడపగడపకూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని సూచంచారు.

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

గంగాధర: ఎన్నికల హామీలను నెరవేర్చడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ కరీంనగర్ పార్లమెంటరీ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు అన్నారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో మంగళవారం మాట్లాడారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్‌ఎస్‌తో కొత్త నాటకాన్ని తెరపైకి తీసుకొచ్చారని, ఎమ్మెల్యే సొంత గ్రామం నారాయణపూర్‌లో తెగిన చెరువుకట్టను మరమ్మతు చేయించడంలో విఫలమయ్యారని, రైతులు పంటల సాగు చేసే అవకాశం కోల్పోయారన్నారు. కేంద్ర నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందని అధికార పార్టీ సర్పంచులు ధర్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దళితబంధు ఇస్తామంటున్న సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని దళితులందరికి అందజేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర చేస్తున్నాని అన్నారు. సమావేశంలో నాయకులు రామానుజం, శ్రావణ్‌కుమార్, అశోక్, నారాయణ, వినయ్‌సాగర్, రాజేంద్రప్రసాద్, రేండ్ల శ్రీనివాస్, ప్రశాంత్, దేశెట్టి శ్రీనివాస్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రవీణ్‌రావు

పంట పొలాల పరిశీలన



వరిపొలం పరిశీలిస్తున్న ఏవో శ్రీనివాస్

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్ గ్రామంలో ఇటీవల నాటు వేసిన వరి పొలాలను మంగళవారం ఏవో శ్రీనివాస్ పరిశీలించారు. వరిలో జింక్ లోపంతోపాటు మొగిపురుగు సోకిందన్నారు. మొగిపురుగు నివారణకు సూచించిన ఎరువులు, మందులు పిచికారీ చేయాలని పేర్కొన్నారు.

చిత్ర కథ



పొలాల్లో.. బీహార్ కా కూలీ

యాసంగి సీజన్ వరినాట్లు ఊపందుకున్నాయి. నాట్లు వేసే మహిళలకు కొరత ఏర్పడటంతో పలువురు రైతులు బీహార్, చత్తీస్‌ఘడ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వలస కూలీలతో వరినాట్లు పూర్తి చేస్తున్నారు. మహిళలతో నాటేయడానికి ఎకరానికి రూ.6 వేలకు పైగా కూలీ ఖర్చులవుతుండగా వలస కూలీలు మాత్రం ఎకరానికి రూ.5 వేలు తీసుకుని ఒకేరోజు నాట్లేస్తుండటంతో రైతులకు ఆర్థిక భారం తప్పుతోంది. మంగళవారం కరీంనగర్ మండలం ఇరుకుల్లలో చల్లా సుధాకర్‌రెడ్డికి చెందిన ఐదు ఎకరాల్లో 30 మంది బీహార్ కూలీలు ఒకేరోజు వరినాటేసి వెళ్లిపోయారు. మహిళల కోసం ఇంటింటికీ తిరిగే శ్రమ తప్పిందని రైతు సుధాకర్‌రెడ్డి తెలిపారు.

– కరీంనగర్‌రూరల్

బీజేపీలో పలువురి చేరిక

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం బీజేపీలో చేరారు. కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యుడు వడ్లకొండ శ్రీనివాస్, కట్టెకోల శ్రీనివాస్, చెల్లోజు రాజేశం, వడ్లకొండ నవీన్, రవి, విజయేందర్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, రమణారెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్‌తోపాటు పలువురు యువకులకు ఎంపీ బండి సంజయ్‌కుమార్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోశ్‌కుమార్, నాయకులు దాసరి రమణారెడ్డి, మునిగంటి కుమార్, ఊరడి శివారెడ్డి, దూడం శ్రీనివాస్, మోతె శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, సంతోశ్‌రెడ్డి, రవి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.